# స్థితప్రజ్ఞుడు

మంగళంపల్లి రవీంద్రకుమార్

"ఎస్ కమిన్

ఎదురుగా భుజాన కొడుకుని ఎత్తుకుని నిల్చుంది ఓ స్త్రీ బాగా మర్యాదస్తుల కుటుంబానికి చెందిన వ్యక్తి అయివుండాలి కారులో వచ్చింది ఖరీదయిన చీరలో వుంది కళకళలాడే ముఖం ముఖానికి నిండుతనం తెచ్చే కుంకుమ బొట్టు నుదుటి నిండా చెమట భుజంమీద బిడ్డడు మొహం వ్రేలాడేసి వున్నాడు అదుర్దాగా ఏదో చెప్పబోయింది కాని దుఃఖంతో గొంతు పూడుకుపోయింది

చెప్పమ్మా- ఏం కావాలి? అన్నారు డాక్టర్ రాఘవ

నేను అశోక్‌కుమార్‌గారి భార్యనండి మా అబ్బాయికి మూడ్రోజుల నుండి జ్వరం డాక్టర్‌గారూ! కొద్దిగా జలుబు కూడావుంది గొంతు నొప్పని ఏడుస్తుంటాడు" అంటూ గాభరాగా చెప్పుకు పోతున్నది ఆ ఇల్లాలు

"ఇలా తీసుకురామ్మా చూడనీ " అంటూ బిడ్డని తీసుకుని ఎగ్జామిన్ చేసే టేబుల్‌మీద పడుకోబెట్టాడు డా రాఘవ

"జ్వరం ఎన్ని రోజుల నుంచి?" ప్రశ్నించాడు డాక్టర్

నాల్రోజులనుంచి. "దుఃఖం ఆగట్లేదు ఆ తల్లికి

'కంగారుపడకమ్మా! నర్స్ ఆ బ్యాటరీ లైట్ అందుకో "

పిల్లాడి వయస్సెంతమ్మా?'

ఐదేళ్ళండి "

పరీక్ష చెయ్యటం పూర్తయింది డాక్టర్ రాఘవ స్టెతస్కోప్ ప్రక్కన పెడుతూ ఆ తల్లికి చెప్పారు "పిల్లాడికి డిఫ్తీరియా వచ్చింది"

"అంటే ' అని ఆందోళనగా అడిగింది ఆమె

కంఠ సర్పి ఇది వచ్చినప్పుడు శ్వాసనాళంలో ఓ అడ్డుపొర ఏర్పడుతుంది దానిమూలాన శ్వాస ఆడ్డం కష్టమవుతుంది జ్వరం, గొంతు నొప్పి, ఆయాసం ఈ రోగం యొక్క ముఖ్య లక్షణాలు డిఫ్తీరియాకి ఇ ఎన్ టి స్పెషలిస్టు దగ్గరకు తీసుకెళ్ళటం మంచిది" అన్నాడు రాఘవ

అశోక్‌కుమార్ పెద్ద బిజినెస్‌మేగ్నెట్ అతగాడికి సిమెంట్ కంపెనీల్లో, ఎరువుల కంపెనీలలో, మందుల కంపెనీలలో భాగస్వామ్యంవుంది ఇంకా యివికాకుండా ఊళ్ళో మూడు సినిమా థియేటర్‌లు వున్నాయి

ఆయన ఊళ్ళో లేరండి ఏదో పనిమీద హైదాబాద్ వెళ్ళారు ఫోన్ చేయించాను కాని ఆయన దొరకలేదు ఈ ఊళ్ళో మీరు పేరుమోసిన సర్జన్ అని మీదగ్గరకి పరిగెత్తుకుంటూ వచ్చాను అంది ఆ తల్లి



నేను జనరల్ సర్జన్ని ఇది ఇ ఎన్ టి స్పెషలిస్ట్ ఎవరైనా ట్రీట్ చేయవలసిన కేసు అంటూ మీరేం కంగారుపడొద్దు ఇ ఎన్ టి స్పెషలిస్టు డాక్టర్ గోకర్ణరావ్ నా ప్రాణమిత్రుడు ఇప్పుడే ఫోన్‌చేసి రప్పిస్తా మీరలా సోఫాలో కూర్చోండి

త్వరగా చెయ్యండిబాబూ నా బిడ్డని బ్రతికించండి

డా రాఘవ ఫోన్‌రిసీవర్ ఎత్తి డయల్‌చేశాడు

రాఘవ మస్తిష్కంలో ఏవేవో ఆలోచనలు జ్ఞాపకాల తరంగాలు అశోక్‌కుమార్ ప్రఖ్యాత వ్యాపారవేత్త తను గవర్నమెంట్ ఆస్పత్రిలో డాక్టర్ దొంగమందులు ఆస్పత్రికి అంటగట్టబోయాడు తను ససేమిరా కుదర దన్నాడు లంచం యివ్వబోయాడు ఇంకా రకరకాల ఆశలు చూపించాడు అయినా తను చలించలేదు పూర్వం తన ప్లేస్‌లో పనిచేసిన డాక్టర్. అశోక్‌కుమార్‌ని ఎప్పుడూ నిరాశ పరచలేదట అతడితో ఎప్పుడూ మంచి సంబంధాలే కలిగివుండేవాడట కానీ తనొచ్చాకే అశోక్‌కుమార్ మందుల కంపెనీకి బిజినెస్ పడిపోయింది అందుకే నయానా భయానాతనని లొంగదీసుకోవాలని ప్రయత్నించాడు కానీ తను కొండలా అచంచలంగా వుండిపోయాడు అశోక్‌కుమార్ కుతకుతలాడి పోయాడు ఓ నీచమైన పన్నాగం పన్నాడు ఒక పేషెంట్ తన భార్యకి ఆపరేషన్ చెయ్యాలనీ ఆవిడకి స్పెషల్‌వార్డ్ ఎలాట్‌చేసి అన్నివిదాల సహాయం చెయ్యమనీ, రెండొందలు జేబులో పెట్టబోయాడు తనొద్దంటున్నా వినిపించుకోకుండా చేతిలో పెట్టుండటం సరిగ్గా అదే సమయంలో అవినీతి నిరోధకశాఖ వారు ప్రత్యక్షమవటం తనని అరెస్టు చేయటం తను సస్పెండ్ అయిపోవటం అన్నీ సినిమా రీలులా అతని కళ్ళముందు కదలి పోతున్నాయి

అవతలి నుంచి నర్స్ మాట్లాడుతోంది హలో

నేను డాక్టర్ రాఘవను మాట్లాడుతున్నా డా గోకర్ణరావ్ వున్నారా?

లేరండీ ఏదో కేసు చూట్టానికి రాజమండ్రి వెళ్ళారు రేపటిగ్గానీ రారు

ఫోన్ పెట్టేశాడు రాఘవ

అశోక్‌కుమార్ తను సస్పెండ్ అయ్యేదాకా నిద్రపోలేదు తన హోదా పరపతీ అంతా వుపయోగించి డిస్మిస్ కూడ చేయించాడు మరొకడయితే కృంగిపోయేవాడే కానీ తను మాత్రం

డాక్టర్ బిడ్డ మొహం నీలిరంగుగా మారుతోంది శ్వాస అందట్లేదు ఎగశ్వాసతో డొక్కలు లోపలికెళ్ళి పోతున్నాయి– మీ కాళ్ళమీద పడతాను మీరే రక్షించాలి

ఉండమ్మా! కంగారు పడకు ఓ ఇంజక్షన్ చేశాడు

ఆ వూర్లో వున్న మరో ఇ ఎన్ టి స్పెషలిస్ట్ డా నీలకంఠరావ్ అతనేవన్నా దొరుకుతాడేమోనని ఫోన్ చేశాడు అతను వాళ్ళమ్మగారికి సీరియస్‌గా వుందని హైదరాబాద్ వెళ్ళాట్ట ఏం చెయ్యాలి చెప్మా కాకినాడలో డాక్టర్ కోదండపాణి వున్నారు ఆయన రాగలుగుతే కుర్రాడు బతికినట్టే సూర్యం నువ్వు కారులో కాకినాడ వెళ్ళి డా కోదండపాణిగారిని నేపిలుచుకు రమ్మన్నానని చెప్పి ఉన్నపళంగా తీసుకు రావాలి రానూపోనూ పదహారుమైళ్ళు ఆఘమేఘాల మీద రావాలి మన డ్రైవరికి చెప్పు "

"యస్ సర్ ఇప్పుడే వెళ్తున్నాను సూర్యం కాంపౌండర్ విశ్వాసపాత్రుడు ఏపనైనా చురుకుగా చేస్తాడు

అశోక్‌కుమార్!! ఎంత దెబ్బకొట్టావయ్యా మరొకడవుతే తట్టుకోలేక పోయువాడే లంచగొండినన్న ముద్రపడ్డాక తలెత్తుకు తిరగ్గలడా తను తిరిగి నిలబడగలడా? అశోక్‌కుమార్ లాంటివాడిని కాదని బతగ్గలడా? అయినా తను ఆ పని చేయగలిగాడు ప్రైవేట్ ప్రాక్టీసు పెట్టుకున్నాడు పోయిన ఉద్యోగం గురించి ఏ మాత్రం వర్రీ అవలేదు చూస్తుండగానే తన దశ తిరిగింది ప్రాక్టీసు విపరీతంగా పెరిగింది! రెండు గదులు అద్దెకు తీసుకుని తను ప్రాక్టీసు మొదలు పెట్టాడు ఇప్పుడొ తన హాస్పిటల్ పెద్ద భవంతి!!! ఆ హాస్పిటల్ ప్రక్కనే చక్కని భవంతి కట్టుకున్నాడు తను ఉండటానికి ఇప్పుడందరూ తనకి గౌరవం ఇస్తున్నారు అడుగులకి మడుగు లొత్తుతున్నారు కాలం కలసి రావటం అంటే అదే కామోసు" మనిషి రాణించటమంటే ఇదే కామోసు"

డాక్టర్‌గారూ కుర్రవాడు తలవాల్చేశాడండీ నాకేదో భయంగా వుందండి

డాక్టర్ కోదండపాణికోసం కబురుపెట్టాను ఆయనీపాటికి వస్తుంటారు మీరేం కంగారు పడకండి మీ కుర్రాడికేం భయంలేదు


అశోక్‌కుమార్" ఎంత దెబ్బ కొట్టావ్" నా అవసరం నీ కింక ఉండదనుకొన్నావ్‌కదూ మరి యిప్పుడేమయింది నీ గతి?? నీ ఒక్కగా నొక్క కొడుకు చావు బ్రతుకుల్లో నా హాస్పిటల్లో వున్నాడు నా దయా దాక్షిణ్యాలమీద ఆధారపడి వున్నాడు ఇప్పుడేమంటావ్?

డాక్టర్‌గారూ!!! దయచేసి మీరే ఆపరేషన్ చెయ్యండి నాకేదో భయంగా వుంది మా అబ్బాయి ప్రాణం దక్కించండి మీ కెంత డబ్బు కావాలంటే అంత ఇస్తాం మిమ్మల్ని దేముడికిమల్లే పూజించుకొంటాం

మళ్ళీ టెస్ట్ చేశాడు రాఘవ లాభంలేదు ఇంకో క్షణంవృధా కాకూడదు వృధా చేస్తే బిడ్డ దక్కడు

నర్స్ కుర్రాణ్ణి ఆపరేషన్‌కి రెడీ చెయ్యి వెంటనే ట్రికియాటమీ ఆపరేషన్ చెయ్యాలి అని ఆర్డరు జారీ చేశాడు డాక్టర్ రాఘవ

డా కోదండపాణి ఇంకా రాలేదేవిటి చెప్మా కొంపదీసి ఆయనకీ వీలుకాలేదా? ఇప్పుడేం చెయ్యాలి ఇంకమాత్రం జాప్యం చేసినా కుర్రాడి ప్రాణానికే ముప్పువస్తుంది అపకారికి ఉపకారము నెపమెన్నక చేయువాడు అంతా రెడీ




చేసింది నర్స్ చాల ఎపిషియంట్ తప్పదు తనే రిస్కు తీసుకోవాలి అంతా సవ్యంగా జరిగితే ఫర్వాలేదు లేకపోతే అశోక్‌కుమార్!! నీ ఒక్కగా నొక్క కొడుకుని చంపాననీ, కావాలని చంపాననీ కేసు పెడతావ్ కదూ

* * * * * * *

డాక్టర్‌గారూ బాబుకెలా వుందండీ? ఫర్వాలేదాండీ? తల్లి ఆవేదన ఆదుర్దా ఆ మాటల్లో ప్రస్ఫుటిస్తున్నాయి

ఏం ఫర్వాలేదమ్మా భగవంతుని దయవల్ల అంతా సవ్యంగానే జరిగింది" మీ బాబుకేం పర్వాలేదు లోపలికెళ్ళి చూడండి మీ బాబుని ఎవరూ? మీరెవరూ! కాళ్ళమీద పడుతున్నా రేమిటి?! లేవండి లేవండి ఓహ్ అశోక్‌కుమార్‌గారా ? ఎప్పుడు వచ్చారు? మీ అబ్బాయికేం ఫర్వాలేదు హి ఈజ్ ఆల్‌రైట్ గాడ్ ఈజ్ గ్రేట్

డాక్టర్‌గారూ మీరు మనుషులుకారు దేముడు అశోక్‌కుమార్ రాఘవ చేతులు పట్టుకుని చెమ్మగిల్లిన కళ్ళతో ఆ భావాన్ని తెలియజేస్తున్నాడు □